
# ఆత్మనిర్భరతలో ఉత్పత్తి రంగం పాత్ర కీలకం



(డీఎస్సీ ప్రత్యేకం - అర్థశాస్త్రం)

### ఆర్థిక వ్యవస్థలో వివిధ రంగాలు

- ప్రజలు జీవనోపాధి కోసం చేపట్టే ఆర్థిక కార్యకలాపాలను మూడు రంగాలుగా విభజిస్తారు.

1. ఉత్పత్తి ప్రక్రియలో ప్రకృతి ప్రధాన పాత్ర వహించే వ్యవసాయం, మత్స్య పరిశ్రమ, అటవీ, గనులకు సంబంధించి పనులు (ప్రాథమిక రంగం)
2. యంత్రాలు, పరికరాలు ఉపయోగించి వస్తువులను ఉత్పత్తి చేయడం, ఇతర పరిశ్రమలు (ద్వితీయ రంగం)
3. వస్తువులను నేరుగా తయారుచేయకుండా వస్తువుల ఉత్పత్తికి, ప్రజలకు అవసరమైన సేవలు అందించే కార్యకలాపాలు (సేవా లేదా తృతీయ రంగం)

- భారతదేశంలో వివిధ రంగాల్లో ఉపాధి పొందుతున్న వారి వివరాలు

| సంవత్సరం | వ్యవసాయం | పరిశ్రమలు | సేవలు |
|---|---|---|---|
| 1972–73 | 74 శాతం | 11 శాతం | 15 శాతం |
| 2017–18 | 44 శాతం | 25 శాతం | 31 శాతం |

### స్థూల దేశీయోత్పత్తి

- దేశంలో ఉత్పత్తి అయిన మొత్తం వస్తువులు, సేవల విలువను స్థూల జాతీయోత్పత్తి అంటారు
- వ్యవసాయం, పరిశ్రమలు, సేవా రంగాల వారీగా స్థూల జాతీయోత్పత్తి
- ఆర్థికవేత్తలు ఉత్పత్తి అయిన వస్తువుల సంఖ్యను కాకుండా ఆయా వస్తువుల సేవల విలువను డబ్బు రూపంలో లెక్కిస్తారు.
- ఈ విలువను లెక్కించడానికి రెండు రకాల పద్ధతులు అనుసరించవచ్చు.

1. అంతిమ వస్తుసేవలు లెక్కించడం
2. జోడించబడిన అంతిమ విలువను లెక్కించడం

- అంతిమ వస్తుసేవలు లెక్కించే విధానంలో దేశీయోత్పత్తి లెక్కించడానికి, అంచనా వేయడానికి అంతిమ వస్తువుల విలువను మాత్రమే తీసుకోవాలి
- ఒక వస్తువు తయారీకి ఉపయోగించిన భౌతిక ఉత్పాదకాల విలువ, ఉత్పత్తిదారుని శ్రమ విలువ చేర్చితే అంతిమ విలువ లభిస్తుంది
- జోడించిన అంతిమ విలువ లెక్కించడంలో ప్రతి దశలో జోడించిన అదనపు విలువను మాత్రమే తీసుకొంటారు.
- దీనికి వస్తువు అమ్మకపు విలువతో అంతకు ముందు వేరే వ్యక్తి ఉత్పత్తి చేసిన భౌతిక ఉత్పాదకాల విలువను తీసేయాలి.

**స్థూల దేశీయోత్పత్తిలో వివిధ రంగాలు (రూ.కోట్లలో)**

| సంవత్సరం | 1973-74 | 2013-14 |
|---|---|---|
| వ్యవసాయం | 2,45,479 | 8,00,548 |
| పరిశ్రమలు | 1,05,575 | 10,73,561 |
| సేవలు | 2,59,509 | 38,67,681 |
| మొత్తం జాతీయాదాయం | 6,10,563 | 57,41,790 |

- మూడు రంగాల్లో ఒక దేశంలో ఒక సంవత్సర కాలంలో సాధించిన అంతిమ వస్తుసేవల విలువ లేదా ప్రతి దశలో జోడించిన అంతిమ విలువను కలిపితే ఆ దేశ స్థూల దేశీయోత్పత్తి లభిస్తుంది
- దీన్ని ఏప్రిల్ నుంచి మార్చి వరకు కొనసాగే ఆర్థిక సంవత్సర కాలానికి లెక్కిస్తారు
- స్థూల దేశీయోత్పత్తిని గణించడానికి ద్రవ్యపర లావాదేవీలు మాత్రమే పరిగణనలోకి తీసుకుంటారు
- వంట చేయడం, ఇళ్లు తుడవటం, పశువులను పోషించడం, పిల్లలను పెంచడం వంటి ద్రవ్యపర లావాదేవీలు లేని కార్యకలాపాలు పరిగణనలోకి తీసుకోరు
- స్థూల దేశీయోత్పత్తి పెరుగుదల రేటు =

**స్థూల దేశీయోత్పత్తి పెరుగుదల రేటు**

| ఆర్థిక సంవత్సరం | స్థూల దేశీయోత్పత్తి | స్థూలదేశీయోత్పత్తి పెరుగుదలరేటు |
|---|---|---|
| 2009–10 | 45,16,000 | – |
| 2010–11 | 49,37,000 | 9.32% |
| 2011–12 | 52,48,000 | 6.29% |
| 2012–13 | 55,05,000 | 4.89% |

((ప్రస్తుత స్థూల దేశీయోత్పత్తి – గత సంవత్సరపు స్థూల జాతీయోత్పత్తి) / గత సంవత్సరపు స్థూల జాతీయోత్పత్తి ) x 100

### భారతదేశంలో స్థూల దేశీయోత్పత్తిలో వివిధ రంగాల వాటా

- వ్యవసాయం, పరిశ్రమలు, సేవలు అనే మూడు రంగాల ఉత్పత్తి కలిపితే స్థూల దేశీయోత్పత్తి వస్తుంది
- సేవలను మూడురకాలుగా విభజించారు

**ప్రజా సామాజిక వ్యవక్తిగత సేవలు** – ప్రభుత్వ పాలనాయంత్రాంగం, దేశరక్షణ, విద్య, వైద్యం, ప్రసార మాధ్యమాలు, గ్రంథాలయాలు, పురాతన దస్తావేజుల నిర్వహణ, మ్యూజియం, ఇతర సాంస్కృతిక కార్యకలాపాలు

**ఆర్థిక, బీమా, స్థిరాస్థి సేవలు** – బ్యాంక్‌లు, పోస్ట్ ఆఫీసులు, పొదుపు ఖాతాలు, బ్యాంకులు కాని ఆర్థిక కంపెనీ, జీవిత బీమా సాధారణ బీమా సంస్థలు, భవన విక్రయ కంపెనీలు, దళారుల సేవలు

**వ్యాపారం, హోటళ్లు, రవాణా** – రిటైల్ వ్యాపార సంస్థలు, షాపింగ్‌మాల్స్, రెస్టారెంట్లు, స్టార్‌హోటళ్లు, రైలు, రోడ్డు, వాయు రవాణా సేవలు, ఇంటర్నెట్, టీవీ చానళ్లు

- 43 సంవత్సరాల కాలంలో వ్యవసాయరంగం వాటా గణనీయంగా క్షీణించింది
- స్థూల దేశీయోత్పత్తిలో పారిశ్రామికరంగం ఉత్పత్తి వాటా కొంచెం పెరిగింది
- ఇందుకు విరుద్ధంగా సేవా కార్యకలాపాల్లో మూడింట రెండు రంగాల్లో గణనీయమైన వృద్ధి ఉంది
- అభివృద్ధి చెందిన దేశాల్లో ఇదే విధమైన పంథా గమనించవచ్చు.

**రంగాల ప్రాముఖ్యతల్లో మార్పు –**

**స్థూల దేశీయోత్పత్తిలో వివిధ రంగాల వాటా**

| రంగం | 1973–74లో వాటా | 2015–16లో వాటా |
|---|---|---|
| వ్యవసాయం | 43% | 19% |
| పరిశ్రమలు | 22% | 28% |
| వ్యాపారం, హోటళ్లు, రవాణా, ప్రసారాలు | 15% | 19% |
| ఆర్థిక, బీమా, స్థిరాస్థి | 8% | 22% |
| ప్రజాసామాజిక వ్యక్తిగత సేవలు | 12% | 12% |

**ఉత్పత్తి చేసిన వస్తువులు, సేవలు విలువ – ఉపాధి**

1. వ్యవసాయ రంగ ప్రాధాన్య దశ

- సాగు పద్ధతులు మార్పు చెంది ఆహారోత్పత్తి పెరుగుతుంది. కొంతమంది వ్యక్తులే అధిక ఉత్పత్తి సాధించగలగడం వల్ల మిగిలిన వారు ఇతర రంగాలకు వెళ్తారు
- వృత్తి పనుల వారు, వ్యాపారులు పెరుగుతారు. పాలకులు పరిపాలనకు, సైన్యానికి చాలామందికి సాయమిస్తారు.
- అయితే ఈ దశలో ఉత్పత్తి అయిన వస్తువులు అధికంగా వ్యవసాయం, అనుబంధ రంగాలకు చెందినవే. చాలామందికి ఈ రంగాల్లో ఉపాధి లభిస్తుంది

2. పరిశ్రమల ప్రాధాన్య దశ

- క్రమంగా పారిశ్రామిక రంగం ప్రాధాన్యతను పొందుతుంది
- నూతన ఉత్పత్తి విధానాలు రావడంతో కర్మాగారాలు ఏర్పడి విస్తరిస్తాయి. వ్యవసాయ క్షేత్రాల్లో పనిచేసేవారికి పెద్ద సంఖ్యలో కర్మాగారాల్లో పని లభిస్తుంది
- కర్మాగారాల్లో చౌక ధరలకు పెద్ద ఎత్తున ఉత్పత్తి కావడం వల్ల ప్రపంచ నలుమూలలున్న మార్కెట్లకు వస్తువులు చేరుతాయి.
- ఈ విధంగా పారిశ్రామిక రంగం ప్రధాన రంగం అవుతుంది
- ఉత్పత్తులు, ఉపాధి దృష్ట్యా వ్యవసాయ రంగం క్షీణిస్తుంది.

3. సేవారంగం ప్రాధాన్య గల దశ

- గత 50 సంవత్సరాల్లో అభివృద్ధి చెందిన దేశాల్లో పారిశ్రామిక రంగం నుంచి సేవల రంగానికి ప్రాధాన్యత మారుతుంది.
- మొత్తం ఉపాధిలో సేవారంగం ప్రథమ స్థానానికి చేరుతుంది. ఉత్పత్తి కూడా ఇక్కడే అధికంగా ఉంటుంది
- ఉత్పాదక కార్యకలాపాల్లో కూడా అధిక భాగం వస్తువుల ఉత్పత్తి కాకుండా సేవలు అందించడంలో ఉన్నాయి
- ఈ విధంగా పారిశ్రామిక రంగం ప్రధాన రంగం అవుతుంది. ఉత్పత్తులు ఉపాధి దృష్ట్యా వ్యవసాయ రంగం క్షీణిస్తుంది.
- అన్ని అభివృద్ధి చెందిన దేశాల అభివృద్ధిలో కనిపించే రంగాల ప్రాధాన్యత క్రమం
- వ్యవసాయ రంగం – పరిశ్రమల రంగం – సేవల రంగం

### భారతదేశంలో వ్యవస్థీకృత, అవ్యవస్థీకృత రంగాల్లో ఉపాధి

- ఉపాధి కల్పన, వేతనాలు మొదలైన వాటి ఆధారంగా వ్యవస్థీకృత, అవ్యవస్థీకృత రంగాలుగా విభజించవచ్చు.

**వ్యవస్థీకృత రంగం**

1. ఉపాధి షరతులుండి నమ్మకంగా పని ఉండే ప్రదేశాలు లేదా వ్యాపారాలను వ్యవస్థీకృత రంగం అంటారు
2. ఇవి ప్రభుత్వం దగ్గర నమోదు చేసుకొని ఉంటాయి
3. కర్మాగారాల చట్టం, కనీస వేతన చట్టం, దుకాణాలు, సంస్థల చట్టం వంటి వాటిలోగల నియమ నిబంధనలు ఇవి అనుసరిస్తాయి. కొన్ని క్రమబద్ధ ప్రక్రియలు, విధానాలు ఉండటం వల్ల వీటిని వ్యవస్థీకృత రంగం అంటారు
4. ఈ రంగంలో కార్మికులకు భద్రత ఉంటుంది. నిర్ధారిత పనిగంటలు ఉంటాయి.
5. వేతనంతో కూడిన సెలవు, భవిష్య నిధి, వైద్య సదుపాయాలు, భద్రతా సౌకర్యాలు కల్పిస్తారు
6. ప్రభుత్వం, కంపెనీలు, పెద్ద సంస్థల్లో పనిచేసే వారు వ్యవస్థీకృత రంగంలోకి వస్తారు.

**అవ్యస్థీకృత రంగం**

1. అవ్యవస్థీకృత రంగంలో చిన్న చిన్న సంస్థలుంటాయి
2. ఇవి ప్రభుత్వ నియంత్రణలో ఉండవు
3. నియమ నిబంధనలుంటాయి. కానీ వాటిని అనుసరించరు. అనుసరించేలా చూసేవాళ్లు ఉండరు
4. ఉద్యోగులకు జీతం తక్కువ, భద్రత కూడా ఉండదు
5. ఎక్కువ పనికి ఎక్కువ వేతనం ఆర్థిక సెలవు, సాధారణ సెలవులు, సిక్ లీవ్‌లు వంటివి కూడా ఉండవు. పని తక్కువగా ఉన్న కాలంలో కొంత మందిని ఉద్యోగం నుంచి తొలగించవచ్చు.
6. ఈ రంగంలో కార్మికులు తరచూ దోపిడీకి గురి అవుతుంటారు. ఈ రంగంలో వారికి మరింత పనితోపాటు రక్షణ, మద్దతు అవసరం.

### అవ్యవస్థీకృత రంగంలోని వివిధ వర్గాలు - వారికి కల్పించాల్సిన సౌకర్యాలు

**గ్రామీణ ప్రాంతం**

- ప్రభావిత వర్గం – భూమిలేని వ్యవసాయ కూలీలు, సన్న, చిన్నకారు రైతులు, కౌలుదారులు, చేనేత, కుమ్మరి, వడ్రంగి, కంసాలి
- వారికి కావాల్సిన సౌకర్యాలు – సకాలంలో విత్తనాలు, వ్యవసాయ ఉత్పాదకాలు, రుణ సదుపాయాలు, నిల్వ సౌకర్యాలు అందించాలి. వ్యవసాయ కూలీలకు కనీస కూలి తగినంత పని అందాలి.

**పట్టణ ప్రాంతం**

- ప్రభావిత వర్గం – చిన్నతరహా పరిశ్రమలు, భవన నిర్మాణం, వ్యాపారం, రవాణాలోని రోజువారీ కూలీలు, బజారుల్లో అమ్మకాలు జరిపేవారు, చిత్తు కాగితాలు ఏరుకునేవారు, బట్టలు కుట్టేవారు
- వారికి కావాల్సిన సౌకర్యాలు – పట్టణ గ్రామీణ ప్రాంతాల్లో రోజువారీ కూలీలకు రక్షణ కావాలి. ముడిసరుకు కొనుగోలుకు, ఉత్పత్తుల అమ్మకానికి చిన్న తరహా పరిశ్రమలకు ప్రభుత్వ మద్దతు ఇవ్వాలి

**ఎస్ అండ్ ఎస్ పబ్లికేషన్స్ సౌజన్యంతో..**

### ఉపాధి - దేశంలో పని పరిస్థితులు

- 2011 జనాభా లెక్కల ప్రకారం 121 కోట్ల జనాభాలో 46 కోట్లమంది పనిచేస్తున్నారు. అంటే వీరందరూ ఉత్పాదక కార్యకలాపాల్లో భాగస్వాములైన ప్రజలు
- ఇప్పటికీ వ్యవసాయమే ప్రధాన ఉపాధి రంగంగా ఉంది. పారిశ్రామిక సేవా రంగంలో తగినంత ఉపాధి కల్పించకపోవడమే దీనికి కారణం
- 1973–74లో ఉపాధి కల్పనలో వ్యవసాయ రంగం 74శాతం, పరిశ్రమల్లో 11 శాతం, సేవలు 15 శాతం వాటా కలిగి ఉన్నాయి.
- దేశంలో కార్మికుల్లో సగం కంటే ఎక్కువ మంది వ్యవసాయ రంగంలో ఉండి జాతీయోత్పత్తిలో ఐదింట ఒక వంతు (19శాతం)

**భారతదేశంలో పరిశ్రమల వారీగా కార్మికుల వివరాలు (2017-18) %లో**

| రంగం | | వ్యవసాయం | పారిశ్రామిక | సేవ |
|---|---|---|---|---|
| ప్రాంతం | గ్రామీణ | 59.8 | 20.4 | 19.8 |
| | పట్టణ | 6.6 | 34.3 | 59.1 |
| లింగం | పురుషులు | 40.7 | 26.4 | 32.8 |
| | స్త్రీలు | 57.2 | 17.7 | 25.2 |
| మొత్తం | | 94.6 | 24.4 | 31.0 |

ఉత్పత్తికి మాత్రమే దోహదం చేయగలుగుతున్నారు.

- దీనికి విరుద్ధంగా స్థూల జాతీయోత్పత్తిలో 81 శాతం వాటా కలిగిన పారిశ్రామిక, సేవా రంగాల మొత్తం కార్మికుల్లో దాదాపు సగానికి తరలిపోయినా ఉత్పత్తి ప్రభావితం కాదు
- వ్యవసాయరంగంలో కార్మికులు అల్ప ఉపాధితో ఉన్నారు. అల్ప ఉపాధి అంటే కార్మికులు తమ పూర్తి సామర్థ్యం మేరకు పనిచేయని స్థితి
- పనిలేక నిరుద్యోగిగా ఉంటే అది కనిపిస్తుంది. కానీ అల్ప ఉపాధి ఎవరికీ కనపడదు. దీన్ని ప్రచ్ఛన్న నిరుద్యోగం అనికూడా అంటారు.
- భారతదేశ వ్యవసాయరంగంలో ప్రచ్ఛన్న నిరుద్యోగులు లక్షల సంఖ్యలో ఉన్నారు. వీరందరూ వేరే రంగాలకు తరలినా వ్యవసాయ ఉత్పత్తి తగ్గదు.

---

**విద్య, ఉద్యోగ సమాచారం**

### బీఎస్ఎఫ్‌లో...

బోర్డర్ సెక్యూరిటీ ఫోర్స్ (బీఎస్ఎఫ్)లో పారా మెడికల్ స్టాఫ్ పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- మొత్తం ఖాళీలు: 85
- పోస్టులు: ఎస్ఐ/స్టాఫ్‌నర్స్, ఏఎస్ఐ/ల్యాబ్ టెక్నీషియన్, ఫిజియోథెరపిస్ట్
- అర్హతలు: ఇంటర్, డిగ్రీ, డిప్లొమా ఉత్తీర్ణత
- దరఖాస్తు: ఆన్‌లైన్‌లో
- చివరితేదీ: జూన్ 17
- వెబ్‌సైట్: https://rectt.bsf.gov.in

### ఎన్‌టీపీసీలో...

ప్రభుత్వ రంగ సంస్థ ఎన్‌టీపీసీ లిమిటెడ్‌లో ఫిక్స్‌డ్ టర్మ్ ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- మొత్తం ఖాళీలు: 3
- పోస్టులు: ఎగ్జిక్యూటివ్
- విభాగాలు: బిజినెస్ డెవలప్‌మెంట్, ఫైనాన్స్
- దరఖాస్తు: ఆన్‌లైన్‌లో
- చివరితేదీ: జూన్ 10
- వెబ్‌సైట్: www.ntpc.co.in

### పోర్ట్‌లో..

శ్యామా ప్రసాద్ ముఖర్జీ పోర్ట్‌లో కాంట్రాక్ట్ ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- మొత్తం ఖాళీలు: 7
- పోస్టులు: సీనియర్ హైడ్రోగ్రాఫర్స్, రేడియో ఆఫీసర్స్, ఇన్‌లాండ్ మాస్టర్స్, జూనియర్ మెరైన్ ఇంజినీర్
- దరఖాస్తు: ఆఫ్‌లైన్‌లో
- వెబ్‌సైట్:https://smportkolkata.shipping.gov.in

### ఆన్‌లైన్‌లో స్టడీ మెటీరియల్

పోటీ పరీక్షల ప్రత్యేకం

- గ్రూప్–1: జనరల్ ఎస్సే, కరెంట్ అఫైర్స్ కోసం పై క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

---

(గ్రూప్స్ ప్రత్యేకం – తెలంగాణ చరిత్ర)
తెలంగాణ ఉద్యమం – రాష్ట్ర ఆవిర్భావం –2
(మే 1 తరువాయి)

# రాజరాజ నరేంద్ర ఆంధ్రభాషా నిలయం ఎప్పుడు స్థాపించారు ?



**21. జతపరచండి.**
1. హ్యూమానిటేరియన్ లీగ్ — ఎ. వామనరావు నాయక్
2. జగన్ మిత్ర మండలి — బి. రాయ్‌బాల ముకుంద
3. ఆదిహిందూ మహాసభ — సి. భాగ్యరెడ్డి వర్మ
4. హైదరాబాద్ సోషల్ సర్వీస్ లీగ్ — డి. బి.ఎస్. వెంకట్రావ్

ఎ) 1–ఎ, 2–బి, 3–సి, 4–డి
బి) 1–బి, 2–సి, 3–డి, 4–ఎ
సి) 1–సి, 2–ఎ, 3–బి, 4–డి
డి) 1–డి, 2–ఎ, 3–బి, 4–సి

**22. జతపరచండి.**
1. తెలంగాణ మహిళల రోజు — ఎ. 1969, జూలై 5
2. తెలంగాణ కోరికల రోజు — బి. 1969, జూలై 12
3. తెలంగాణ విమోచన రోజు — సి. 1969, జూన్ 17
4. తెలంగాణ జెండా దినోత్సవం — డి. 1969, మే 1

ఎ) 1–డి, 2–సి, 3–ఎ, 4–బి
బి) 1–సి, 2–డి, 3–బి, 4–ఎ
సి) 1–బి, 2–డి, 3–ఎ, 4–సి
డి) 1–సి, 2–డి, 3–ఎ, 4–బి

**23. జతపరచండి.**
రచయితలు — రచనలు
1. అల్లం నారాయణ — ఎ. దండెడ
2. పసునూరి రవీందర్ — బి. సంభాషణ
3. కె శ్రీనివాస్ — సి. లడాయి
4. పొన్నాల బాలయ్య — డి. ప్రాణహిత

ఎ) 1–డి, 2–బి, 3–సి, 4–ఎ
బి) 1–సి, 2–డి, 3–బి, 4–ఎ
సి) 1–డి, 2–సి, 3–బి, 4–ఎ
డి) 1–సి, 2–ఎ, 3–డి, 4–బి

**24. జతపరచండి.**
తెలంగాణ అమరవీరులు — తేదీలు
1. గుడి రాజిరెడ్డి — ఎ. 2009, డిసెంబర్ 1
2. శ్రీకాంతాచారి — బి. 2009, నవంబర్ 29
3. భోజ్యా నాయక్ — సి. 2012, అక్టోబర్ 25
4. కృష్ణయ్య — డి. 2012, మార్చి 24

ఎ) 1–బి, 2–ఎ, 3–సి, 4–డి
బి) 1–సి, 2–డి, 3–బి, 4–ఎ
సి) 1–బి, 2–డి, 3–ఎ, 4–సి
డి) 1–సి, 2–బి, 3–డి, 4–ఎ

**25. జతపరచండి.**
1. శ్రీకృష్ణదేవరాయ ఆంధ్రభాషా నిలయం — ఎ. 1901
2. రాజరాజ నరేంద్ర ఆంధ్రభాషా నిలయం — బి. 1906
3. ఆంధ్ర సంవర్ధిని గ్రంథాలయం — సి. 1905
4. విజ్ఞాన చంద్రిక గ్రంథ మండలి — డి. 1908

ఎ) 1–సి, 2–బి, 3–ఎ, 4–డి
బి) 1–బి, 2–ఎ, 3–డి, 4–సి
సి) 1–ఎ, 2–బి, 3–సి, 4–డి
డి) 1–ఎ, 2–డి, 3–సి, 4–బి

**26. జతపరచండి.**
పత్రికలు – సంపాదకులు
1. స్వామి వెంకట్ రావు — ఎ. హితబోధిని
2. రాజగోపాల్ మొదలియార్ — బి. తెలంగాణ
3. పాములపర్తి సదాశివరావు — సి. కాకతీయ
4. బండారు శ్రీనివాస శర్మ — డి. ఆంధ్రమాత

ఎ) 1–డి, 2–బి, 3–సి, 4–ఎ
బి) 1–బి, 2–డి, 3–ఎ, 4–సి
సి) 1–డి, 2–బి, 3–ఎ, 4–సి
డి) 1–బి, 2–డి, 3–సి, 4–ఎ

**27. జతపరచండి.**
కుల సంఘాలు — నాయకులు
1. ముదిరాజ్ సంఘం — ఎ. కొండా లక్ష్మణ్ బాపూజీ
2. మున్నూరు కాపు సంఘం — బి. చిరాగు వీరన్న
3. గౌడ సంఘం — సి. జీ రామకృష్ణయ్య
4. పద్మశాలీ సంఘం — డి. కే సీ గుప్తా
5. వైశ్య సంఘం — ఇ. బొజ్జా నర్సింహులు

ఎ) 1–సి, 2–ఇ, 3–బి, 4–ఎ, 5–డి
బి) 1–సి, 2–ఇ, 3–బి, 4–డి, 5–ఎ
సి) 1–ఇ, 2–సి, 3–బి, 4–ఎ, 5–డి
డి) 1–ఎ, 2–బి, 3–సి, 4–డి, 5–ఇ

**28. జతపరచండి.**
సంఘటనలు — తేదీలు
1. వైఎస్ఆర్ మృతి — ఎ. 2009, సెప్టెంబర్ 3
2. హైదరాబాద్ ఫ్రీజోన్ అని సుప్రీం కోర్టు తీర్పు — బి. 2009, నవంబర్ 29
3. కేసీఆర్ దీక్ష — సి. 2009, అక్టోబర్ 9
4. రోశయ్య ముఖ్యమంత్రి — డి. 2009, సెప్టెంబర్ 2

ఎ) 1–సి, 2–బి, 3–డి, 4–ఎ
బి) 1–బి, 2–సి, 3–డి, 4–ఎ
సి) 1–డి, 2–సి, 3–బి, 4–ఎ
డి) 1–సి, 2–డి, 3–బి, 4–ఎ

**29. జతపరచండి. (తెలంగాణ పత్రికలు)**
1. మీజాన్ — ఎ. సురవరం ప్రతాపరెడ్డి
2. ఇమ్రోజ్ — బి. రంగూన్ వాలా
3. రయ్యత్ — సి. షోయబుల్లా ఖాన్
4. గోల్కొండ పత్రిక — డి. మందముల నర్సింగరావు

ఎ) 1–బి, 2–సి, 3–డి, 4–ఎ
బి) 1–ఎ, 2–బి, 3–సి, 4–డి
సి) 1–డి, 2–సి, 3–బి, 4–ఎ
డి) 1–ఎ, 2–డి, 3–బి, 4–సి

**30. జతపరచండి.**
సినిమా — నిర్మాతలు
1. అంకుర్ — ఎ. బి. నర్సింగరావు
2. మాభూమి — బి. శ్యామ్ బెనెగల్
3. యువతరం కదిలింది — సి. కాంతారావు
4. స్వాతి చినుకులు — డి. ప్రభాకర్ రెడ్డి

ఎ) 1–ఎ, 2–బి, 3–డి, 4–సి
బి) 1–బి, 2–సి, 3–డి, 4–ఎ
సి) 1–బి, 2–ఎ, 3–డి, 4–సి
డి) 1–బి, 2–డి, 3–ఎ, 4–సి

**31. జతపరచండి.**
1. తెలంగాణ ఇన్ఫర్మేషన్ ట్రస్ట్ — ఎ. రాపోలు ఆనందభాస్కర్
2. తెలంగాణ స్టూడెంట్స్ లిబరేషన్ — బి. తెలంగాణ ప్రభాకర్
3. సెంట్రల్ ఆర్గనైజేషన్ ఫర్ దళిత్ స్టడీస్ — సి. కే మనోహర్ రెడ్డి
4. తెలంగాణ ప్రగతి వేదిక — డి. మల్లెపల్లి లక్ష్మయ్య

ఎ) 1–సి, 2–బి, 3–ఎ, 4–డి
బి) 1–బి, 2–సి, 3–డి, 4–ఎ
సి) 1–ఎ, 2–డి, 3–బి, 4–సి
డి) 1–డి, 2–ఎ, 3–సి, 4–బి

**32. జతపరచండి.**
1. హిందూ సోషల్ క్లబ్ — ఎ. రాయ్‌బాల ముకుంద్
2. హ్యూమానిటేరియన్ లీగ్ — బి. రాజా మురళీ మనోహర్
3. ఆదిహిందూ లైబ్రరీ — సి. రావి నారాయణ రెడ్డి
4. రైతు గ్రంథాలయం — డి. బీ ఎస్ వెంకట్రావ్

ఎ) 1–సి, 2–బి, 3–ఎ, 4–డి
బి) 1–బి, 2–ఎ, 3–డి, 4–సి
సి) 1–డి, 2–సి, 3–బి, 4–ఎ
డి) 1–ఎ, 2–డి, 3–సి, 4–బి

**33. జతపరచండి.**
1. రఘునాథరావు — ఎ. ఎదురు కాల్పుల మరణాలు
2. భార్గవ్ కమిషన్ — బి. జోగినీ సమస్యలు
3. అరవముడి అయ్యంగార్ కమిటీ — సి. ఆర్థిక వ్యవహారాలపై
4. కేశవ అయ్యంగార్ కమిటీ — డి. రాజకీయ సంస్కరణలు

ఎ) 1–బి, 2–ఎ, 3–సి, 4–డి
బి) 1–ఎ, 2–బి, 3–డి, 4–సి
సి) 1–సి, 2–డి, 3–ఎ, 4–బి
డి) 1–బి, 2–ఎ, 3–డి, 4–సి

**34. జతపరచండి.**
1. పెద్ద మనుషుల ఒప్పందం — ఎ. 1956, ఫిబ్రవరి 20
2. ఆరు సూత్రాల పథకం — బి. 1973, సెప్టెంబర్ 21
3. పంచ సూత్రాల పథకం — సి. 1972, నవంబర్ 27
4. అష్ట సూత్రాల పథకం — డి. 1969, ఏప్రిల్ 15

ఎ) 1–ఎ, 2–బి, 3–సి, 4–డి
బి) 1–డి, 2–సి, 3–బి, 4–ఎ
సి) 1–ఎ, 2–సి, 3–బి, 4–డి
డి) 1–సి, 2–ఎ, 3–డి, 4–బి

**35. జతపరచండి.**
1. తెలంగాణ యూనివర్సిటీ — ఎ. 1985
2. ఆరు సూత్రాల పథకం — బి. 2001
3. జీ వో నంబర్ 610 — సి. 2006
4. గిర్‌గ్లానీ కమిటీ — డి. 1973

ఎ) 1–సి, 2–డి, 3–ఎ, 4–బి
బి) 1–సి, 2–డి, 3–సి, 4–ఎ
సి) 1–ఇ, 2–సి, 3–బి, 4–ఎ
డి) 1–ఎ, 2–బి, 3–సి, 4–డి

**36. జతపరచండి.**
రచనలు — రచయితలు
1. జాడ — ఎ. అల్లం రాజయ్య
2. అతడు — బి. నందిగం కృష్ణారావు
3. అంపశయ్య — సి. తుమ్మేటి రఘోత్తం రెడ్డి
4. నాలుగు కాళ్ల న్యాయం — డి. నవీన్

ఎ) 1–సి, 2–ఎ, 3–డి, 4–బి
బి) 1–సి, 2–ఎ, 3–బి, 4–డి
సి) 1–ఎ, 2–బి, 3–సి, 4–డి
డి) 1–డి, 2–సి, 3–బి, 4–ఎ

**37. జతపరచండి.**
1. తెలంగాణ జనసభ — ఎ. ఆగస్టు 1997
2. భువనగిరి సభ — బి. అక్టోబర్ 1997
3. తెలంగాణ మహాసభ — సి. జూలై 1998
4. తెలంగాణ ఐక్యవేదిక — డి. మార్చి 1997

ఎ) 1–డి, 2–సి, 3–బి, 4–ఎ
బి) 1–ఎ, 2–సి, 3–బి, 4–డి
సి) 1–సి, 2–డి, 3–బి, 4–ఎ
డి) 1–ఎ, 2–బి, 3–సి, 4–డి

**38. జతపరచండి.**
1. తెలంగాణ ఇన్ఫర్మేషన్ ట్రస్ట్ — ఎ. 1997
2. తెలంగాణ స్టూడెంట్స్ ఫోరం — బి. 1985
3. తెలంగాణ ఐక్యవేదిక — సి. 1988
4. తెలంగాణ జనసభ — డి. 1986

ఎ) 1–ఎ, 2–బి, 3–సి, 4–డి
బి) 1–సి, 2–డి, 3–బి, 4–ఎ
సి) 1–బి, 2–ఎ, 3–డి, 4–సి
డి) 1–సి, 2–డి, 3–ఎ, 4–బి

**39. జతపరచండి.**
1. బీ నర్సింగరావు — ఎ. చిల్లర దేవుళ్లు
2. బీ ఎస్ నారాయణ — బి. కుబుసం
3. శ్రీనాథ్ — సి. నిమజ్జనం
4. టీ మాధవ రావు — డి. మాభూమి

ఎ) 1–డి, 2–సి, 3–బి, 4–ఎ
బి) 1–ఎ, 2–బి, 3–సి, 4–డి
సి) 1–ఎ, 2–సి, 3–బి, 4–డి
డి) 1–సి, 2–ఎ, 3–డి, 4–బి

**40. జతపరచండి.**
1. వేద కుమార్ — ఎ. తెలంగాణ న్యాయ సంగ్రామం
2. గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి — బి. తెలంగాణ హిస్టరీ సొసైటీ
3. తడకమల్ల వివేక్ — సి. ప్రాణహిత
4. అల్లం నారాయణ — డి. దక్కన్ ల్యాండ్

ఎ) 1–ఎ, 2–బి, 3–సి, 4–డి
బి) 1–డి, 2–ఎ, 3–బి, 4–సి
సి) 1–డి, 2–సి, 3–బి, 4–ఎ
డి) 1–ఎ, 2–సి, 3–బి, 4–డి

**41. జతపరచండి.**
1. హుజూర్‌నగర్ — ఎ. ఎలగందుల
2. ఆసిఫాబాద్ — బి. పోచంచర్ల
3. కరీంనగర్ — సి. ఇందూర్
4. నిజామాబాద్ — డి. జనగామ జిల్లా

ఎ) 1–ఎ, 2–బి, 3–సి, 4–డి
బి) 1–డి, 2–సి, 3–బి, 4–ఎ
సి) 1–బి, 2–డి, 3–ఎ, 4–సి
డి) 1–ఎ, 2–బి, 3–డి, 4–సి

**42. జతపరచండి.**
1. నాగా తిరుగుబాటు — ఎ. కాన్హు
2. కోయల తిరుగుబాటు — బి. సీతారామరాజు
3. చెంచుల తిరుగుబాటు — సి. హనుమంతు
4. సంథాల్ తిరుగుబాటు — డి. జాపుఫిజో

ఎ) 1–డి, 2–బి, 3–సి, 4–ఎ
బి) 1–ఎ, 2–బి, 3–సి, 4–డి
సి) 1–డి, 2–సి, 3–బి, 4–ఎ
డి) 1–ఎ, 2–బి, 3–డి, 4–సి

**43. జతపరచండి.**
1. కాకతీయులు — ఎ. దేవగిరి
2. హొయసాలులు — బి. మదురై
3. యాదవులు — సి. వరంగల్
4. పాండ్యులు — డి. ద్వార సముద్రం

ఎ) 1–సి, 2–డి, 3–ఎ, 4–బి
బి) 1–ఎ, 2–బి, 3–సి, 4–డి
సి) 1–డి, 2–సి, 3–బి, 4–ఎ
డి) 1–ఎ, 2–బి, 3–డి, 4–సి

**సమాధానాలు**

| | | | |
|---|---|---|---|
| 21.బి | 22.డి | 23.సి | 24.డి |
| 25.డి | 26.ఎ | 27.ఎ | 28.సి |
| 29.ఎ | 30.సి | 31.బి | 32.బి |
| 33.డి | 34.ఎ | 35.ఎ | 36.ఎ |
| 37.సి | 38.డి | 39.ఎ | 40.బి |
| 41.సి | 42.ఎ | 43.ఎ | |


డా.మంతెన రవికుమార్
విషయనిపుణులు
ఆలూర్,నిజామాబాద్